న్యూస్ వార్
వార్తా పత్రిక

## నూతన ఏడిపి ని సన్మానించిన చండూరు చేనేత సహకార సంఘ సభ్యులు



**చండూర్ జూన్ 15 (న్యూస్ వార్ )**

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చేనేత జౌళి శాఖ ఏడి పి గోవిందయ్యను చండూరు చేనేత సహకార సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేసి శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా ఏడిపిని చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరామని ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రావిరాల ఓంకారం, పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు రావిరాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## అంగడిపేట బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేయండి



**చండూరు జూన్ 15 న్యూస్ వార్**

అంగడిపేట బంగారుగడ్డ రోడ్ లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం నత్తనడక నడుస్తుందని దానిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని చండూర్ వాలా టీం సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## గంజాయి విక్రయాన్ని బెల్ట్ షాపులను అరికట్టండి

**చౌటుప్పల్ జూన్ 15 (న్యూస్ వార్)**

పట్టణంలో డ్రగ్స్, గంజాయి వాడకం పెరుగుతోందని, మరియు బెల్ట్ షాపులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం జరుగుతుందని, వీటిని అరికట్టి యువతను రక్షించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, డీఎస్పీ మధుసూదన్ రెడ్డికి సిఐ మన్మథ కుమార్ కు వినతి పత్రం అందజేశారు మాదకద్రవ్యాల రవాణాను పూర్తిగా అణిచివేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం బెల్టు షాపుల విక్రయదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. చౌటుప్పల్ పరిసర ప్రాంతాలు అంతర్రాష్ట్ర గంజాయి రవాణాకు ప్రధాన



కేంద్రాలుగా మారుతుండటంతో పోలీసులు ప్రత్యేక నిఘా మరియు తనిఖీలను ముమ్మరం చేయాలని. గతంలోచౌటుప్పల్ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో భారీగా గంజాయి పట్టుబడిన ఘటనల దృష్ట్యా స్థానిక పరిశ్రమలో పనిచేస్తున్నటువంటి కార్మికుల, కాంట్రాక్టర్లు వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచేలా చర్యలు తీసుకోవాలని కోరారు చైర్మన్ తెలిపిన విషయంపై డిఎస్పి సానుకూలంగా స్పందించి డ్రగ్స్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతానని హామీ ఇచ్చినట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తీవ్ర విషాదం..

వేసవి సెలవులు అనంతరం పాఠశాల పునః ప్రారంభ సందర్భంగా స్కూల్లో తోరణాలు కడుతూ ఎనిమిదో తరగతి విద్యార్థి విద్యుత్ ఘాతానికి గురైన విషాద సంఘటన కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరిగింది. నాంపల్లి మండలం బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన రామ్ చరణ్ (13) కొండమల్లేపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు స్కూల్ ఓపెనింగ్ సందర్భంగా



ఉపాధ్యాయులు విద్యార్థి చేత తోరణాలు కట్టించిన సందర్భంలో ఈ విషాద సంఘటన జరిగింది పైనుండి కింద పడటంతో తలకి తీవ్ర గాయం. తగిలి రక్తం స్రవించిండంతో ఉపాధ్యాయులు వెంటనే ప్రమాదానికి గురైన విద్యార్థిని దేవరకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన బాలుడి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం. పాఠశాలకు చదువు కోసం వచ్చిన విద్యార్థి చేత తోరణాలు కట్టించటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుల బాధ్యతారాహిత్యంవల్లేఈ ప్రమాదం జరిగిందని విద్యార్థి సంఘాల నాయకులు,స్థానికులు ఆగ్రహం వెలిబుచ్చారు.

# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ

**చౌటుప్పల జూన్ 15 (న్యూస్ వార్ )**

పట్టణంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా చిన్న కొండూరు చౌరస్తా వద్ద చౌటుప్పల్ మండల్ ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు మంచి కంటి భాస్కర్ చేత అన్నప్రసాదం పంపిణీ జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో ఆనందదాయకమని ఇంత మంచి కార్యక్రమంలో తాను పాల్గొని అన్నప్రసాదాన్ని అందించడం తన పూర్వజన్మ సుకృతమని మరియు తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రామ్ శెట్టి చంద్రశేఖర్ గుప్తా తడకమళ్ళ శ్రీనివాస్ గుప్తా దాచేపల్లి విజయ్ తాడిశెట్టి వెంకటేశ్వర్లు నీలా రమేష్ నీల సత్యనారాయణ ఊర కృష్ణమూర్తి వీరమల్ల కేశవులు గుండ్ల జనార్ధన్ శోభన్ బాబు సముద్రాల శ్రీనివాస్ గజ్జల దామోదర్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

**చౌటుప్పల్ జూన్ 15 (న్యూస్ వార్)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పునఃప్రారంభించటంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఈరోజు తంగడిపల్లి జడ్పీహెచ్ఎస్ ను సందర్శించి నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులందరికీ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ తరపున స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతమే ఎస్ఎఫ్ఐ ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకాలు, విద్యా ప్రమాణాల పెంపు కోసం నిరంతరం ఉద్యమిస్తోంది అన్నారు విద్యా రంగ ప్రైవేటీకరణ, వాణిజ్యీకరణకు వ్యతిరేకంగా విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తోంది అని తెలిపారు. తంగడపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్ తో మాట్లాడి స్కూల్ సమస్యలు తెలుసుకుని, విద్యార్థులకు యూనిఫార్మ్స్ త్వరగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు వసతులు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ్, సాయి గణేష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు...



# దీపారాణికి బారసోసియేషన్ సభ్యుల సన్మానం

**చౌటుప్పల్ జూన్ 15 న్యూస్ వార్**

చౌటుప్పల్ జూనియర్స్ సివిల్ జడ్జి కోర్టుకు ఇన్చార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితురాలైన సర్వదేవ్ దీపారాణిని చౌటుప్పల్ బారసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బారసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ మాట్లాడుతూ కక్షిదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పేదలకు న్యాయం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి మక్తల నరసింహ, కల్చరల్ సెక్రెటరీ దేశగిని శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు నకరికంటి జ్యోతి, ఎండి ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్, మాజీ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, కానుగులు వెంకటయ్య, జల్ల రమేష్, బడుగు శ్రీకాంత్, పాల పరమేష్, గంగాదేవి రవీందర్, రాఘవేంద్ర, లింగస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,